విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 17 మార్చి 2024 | 8పేజీలు

నేడే ఏపిపిఎస్సి గ్రూప్-1 పరీక్షలు

పరీక్షలు నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో ఆదివారం ఏపీపీఎస్ గ్రూప్ 1 పరీక్షలను నిర్వహిస్తున్నామని అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ష న్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 2,517 మంది అభ్యర్థులు ఏపీపీఎస్ గ్రూప్ 1 పరీక్షాకు కేంద్రాలైన ఎస్ వి సెట్, ఆర్ వి ఎస్ నగర్, సీతమ్స్ కాలేజీ, చిత్తూరు, పివికెఎన్ డిగ్రీ కళాశాల, చిత్తూరులో పరీక్షలు రాయను న్నారని.గ్రూప్ -1 పరీక్షలకు సంబంధించి పేపర్ -1 ఉదయం 10 గం.ల నుండి మ.12 గం.ల వరకు, పేపర్ -2 మ. 2గం.ల నుండి సా.4గం.ల వరకు కొనసాగు తున్నారు.పేపర్ -1 పరీక్షల కొరకు అభ్యర్థులను ఉ.9 గం.ల నుండి 9.45 వరకు, పేపర్ -2 కొరకు మ.1 గం. నుండి మ.1.45 వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోకి అనుమతిస్తామన్నారు. క్షణం ఆలస్యం అయినా అనుమతి ఇవ్వడం లేదన్నారు.అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించా లన్నారు.పరీక్షకు హాజరగు సమయంలో ఏదైన ప్రభుత్వ గుర్తింపు కార్డులను తమ వెంట తీసుకురావాలని తెలిపారు.పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ కొరకు లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెం డెంట్లను నియమించినట్లు పేర్కొన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాలు నియంత్రణలో ఈ పరీక్షలు

2

నేటి నుంచి తిరుమలలో

వీఐపీ బ్రేక్ దర్శనాలకు బ్రేక్

--- ఎన్నికల నోటిఫికేషన్ రానుండడంతో టీటీడీ నిర్ణయం ---

విశాలాంధ్ర - తిరుపతి : కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి సామాన్యుల నుంచి సెలబ్రెటీలు పోటెత్తుతారు. శ్రీవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు. అయితే స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ మార్గాలున్నాయి. సర్వదర్శనం, ఉచిత దర్శనం, స్పెషల్ దర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనం ఇలా పలు మార్గాల్లో వెంకన్నను దర్శనం చేసుకుంటారు. అయితే తాజాగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు టీటీడీ బ్రేక్ వేసింది.తిరుమల శ్రీవారి దర్శనానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. దానిలో భాగంగా.. ప్రతి రోజు సర్వ దర్శనం, ఆర్జిత సేవలు, 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు, వీఐపీ దర్శనాలు ఉంటాయి. ముఖ్యంగా.. రాజ్యాంగ బద్ధ హోదాలో ఉన్న వ్యక్తులు, ప్రముఖులు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వారి పరివారంతో వీఐపీ బ్రేక్,

2లో

ఎన్నికల నగారా

మోగింది

వచ్చే నెల 18నుంచి నామినేషన్ల స్వీకరణ

- మే 13న పోలింగ్
- జూన్ 4న ఓట్ల లెక్కింపు

2లో

ఎపుడెపుడా అని ఎదురు చూస్తున్న సార్వత్రిక ఎన్నికలకు శనివారం నగారా మోగింది. సార్వత్రిక ఎన్నికలు దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని కమిషను నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ లో నాలుగవ విడతలో ఎన్నికలు జరుగనున్నాయి. మన రాష్ట్రంలో పార్లమెంటు, శాసనసభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికల కోసం వచ్చే నెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అదే నెల 26వ తేదీన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఉంటుంది. ఆ తరువాత 29వ తేదీలోగా నామినేషన్లు ఉప సంహరించుకోవడానికి అవకాశం కల్పించారు. మే నెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ నిర్వహిస్తారు.

తెలుగు ప్రజల ఆత్మగౌరవం

శ్రీ పొట్టి శ్రీరాములు

8లో

సిఏఏ, ఎన్ఆర్సికి వ్యతిరేకంగా

పోరాటాలకు సిద్ధమవ్వాలి

- వార్త 3లో -

ఉత్కంఠకు తెర

- వైసీపీ అభ్యర్థులను ప్రకటించిన జగన్
- పలుచోట్ల అభ్యర్థుల మార్పు

ఎమ్మెల్యే అభ్యర్థులు



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పుంగనూరు | ఆర్.కె.రోజా, నగరి | నల్లపుగారి వెంకటేగౌడ, పలమనేరు | కిలివేటి సంజీవయ్య , సూళ్లూరుపేట | నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, వెంకటగిరి | భూమన అభినయరెడ్డి, తిరుపతి | చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చంద్రగిరి

బి.మధుసూధన్ రెడ్డి, శ్రీకాళహస్తి | మిట్టపల్లి చంద్ర విజయానందరెడ్డి, చిత్తూరు | నూకతోటి రాజేష్, సత్యవేడు | ముదిరేవుల సునీల్‌కుమార్, పూతలపట్టు | మేరుగు మురళీధర్, గూడూరు | కృష్ణరాఘవ జయేంద్ర భరత్, కుప్పం | కళత్తూరు కృపాలక్ష్మి, గంగాధర నెల్లూరు

(విశాలాంధ్ర-తిరుపతి)

ఎన్నో నెలలుగా నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం ఇడుపులపాయలో తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించిన తరువాత వైసీపీ పార్లమెంటు, శాసనసభ స్థానాలకు సంబంధించి అభ్యర్థులను ప్రకటించారు. పార్లమెంటుకు సంబంధించి నందిగం సురేష్ పేర్లు చదవగా... శాసనసభకు సంబంధించి మంత్రి ధర్మాన ప్రసాదరావు జాబితాలోని పేర్లు చదివారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అభ్యర్థుల పేర్లను కూడా ప్రకటించారు. ప్రజల్లో అసంతృప్తి ఉందని... సర్వేలు బాగా లేవనే సాకుతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలుచోట్ల కొత్తవారికి స్థానం కల్పించారు. కొన్ని చోట్ల సిట్టింగ్ లకే అవకాశం ఇచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి బియ్యపు మధుసూదనరెడ్డి (శ్రీకాళహస్తి), భూమన అభినయరెడ్డి (తిరుపతి), నూకతోటి రాజేష్ (సత్యవేడు), కృష్ణ రాఘవ జయేంద్ర భరత్ (కుప్పం), నల్లప్పగారి వేంకటగౌడ్ (పలమనేరు), చెవిరెడ్డి మోహిత్ రెడ్డి (చంద్రగిరి), కళత్తూరు కృపాలక్ష్మి (గంగాధర నెల్లూరు), ఆర్ కే రోజా (నగరి), ముదిరేవుల సునీల్ కుమార్ (పూతలపట్టు), మిట్టపల్లె చంద్ర విజయానందరెడ్డి (చిత్తూరు), నిసార్ అహ్మద్ (మదనపల్లె), పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (పుంగనూరు), చింతల రామచంద్రారెడ్డి (పీలేరు), పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి (తంబళ్లపల్లె) ఉన్నారు. ఇక నెల్లూరు జిల్లా నుంచి కొత్తగా తిరుపతి జిల్లాలో చేరిన శాసనసభ స్థానాలకు సంబంధించి మేరుగ మురళీధర్ (గూడూరు), కిలివేటి సంజీవయ్య (సూళ్లూరుపేట), నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి (వెంకటగిరి) ఉన్నారు. ఈ రెండు జిల్లాలకు సంబంధించి బియ్యపు మధుసూదనరెడ్డి, కిలివేటి సంజీవయ్య, ఆర్.కే.రోజా, నల్లప్పగారి వేంకట గౌడ్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాత్రమే సిట్టింగ్ ఎమ్మెల్యేలు. కుప్పం తప్ప మిగిలిన తొమ్మిది స్థానాల్లో కొత్త అభ్యర్థులు కావడం విశేషం. గంగాధర నెల్లూరులో ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామిని తప్పించి ఆయన కుమార్తె కృపాలక్ష్మికి అవకాశం కల్పించారు. ఇక చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఒంగోలు పార్లమెంటు స్థానానికి పంపి ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అవకాశం ఇచ్చారు. తిరుపతిలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవడంతో ఆయన కుమారుడు భూమన అభినయరెడ్డికి అవకాశం కల్పించారు. నగరికి సంబంధించి మంత్రి ఆర్ కే రోజా వద్దని స్థానిక నేతలు చెబుతున్నప్పటికీ అధిష్టానం మాత్రం ఆమె వైపే మొగ్గు చూపింది. చిత్తూరులో విజయానందరెడ్డికి అవకాశం కల్పించడంతో అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఇక పార్లమెంటు అభ్యర్థుల విషయానికి వస్తే తిరుపతికి డాక్టర్ మద్దిల గురుమూర్తి, చిత్తూరుకు రెడ్డెప్ప, రాజంపేటకు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పేర్లు ఖరారు చేశారు. వీరు ముగ్గురూ సిట్టింగ్ ఎంపీలే.



పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజంపేట | రెడ్డెప్ప, చిత్తూరు | డాక్టర్.మద్దిల గురుమూర్తి, తిరుపతి

ఎంపి అభ్యర్థులు

2లో

ఉత్కంఠకు తెర

(మొదటి పేజీ తరువాయి) ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంలో 2019లాగానే ఇపుడు కూడా ముగ్గురికి స్థానం కల్పించారు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి శాసనసభ స్థానాలకు పోటీ చేయనుండగా... రాజంపేట పార్లమెంటు స్థానం నుంచి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి పోటీ చేయనున్నారు.

నగారా మోగింది

విశాలాంధ్ర-తిరుపతి : జూన్ నెల 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. నగారా మోగడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేసింది. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఈ కోడ్ అమల్లో ఉంటుంది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇకపై వీరందరూ ఎన్నికల నిబంధనలకు లోబడి విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎవరైనా ప్రలోభాలకు పాల్పడితే ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు చర్యలు తీసుకోవచ్చు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవడానికి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

నేడే ఏపిపిఎస్‌సి గ్రూప్-1 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి) నిర్వహిస్తామన్నారు.పరీక్షా సమయం పూర్తి అయ్యే వరకు అభ్యర్థులు హాల్ నుండి బయటకు వెళ్లడానికి అనుమతి వుండదని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు.అభ్యర్థులకు కావాల్సిన ఓ.ఆర్ఎస్ పాకెట్, ఇతర వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రంలోకి హాల్ టికెట్, బాల్ పెన్ను ను మాత్రమే తీసుకెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.పరీక్షాకేంద్రం లోకి సెల్ ఫోన్లు,డిజిటల్ ఫోన్లు,ఇతర సాంకేతిక పరమైన వస్తువులను అనుమతించడం జరగదని పేర్కొన్నారు.అభ్యర్థుల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని పరీక్షా కేంద్రాల వివరాలు, పరీక్ష సమయం తదితర వివరాల సందేహాల నివృత్తికి కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం:9491077356 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ తెలిపారు.

వీఐపీ బ్రేక్ దర్శనాలకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి) శ్రీవారి ఆర్జిత నిత్య సేవల్లో పాల్గొంటూ ఉంటారు. అందులోనూ.. ప్రజాప్రతినిధులు వారి అనుచరవర్గానికి, నియోజకవర్గాల ప్రజలకు సిఫార్సు లేఖలపై తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు పొందుతుంటారు. ఈ వీఐపీ బ్రేక్ దర్శనాలు ప్రతి రోజు ఉదయం సమయంలో ఉంటుంటాయి.ప్రముఖుల నుంచి తీసుకుని వెళ్లే సిఫార్సు లేఖలను భక్తులు ముందు రోజు తిరుమలలోని అడిషనల్ ఈవో కార్యాలయంలో దర్శనం కోసం అభ్యర్థన పెట్టుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత.. టీటీడీ అధికా రులు భక్తుల రద్దీ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దర్శనాలకు స్లాట్‌లు కేటాయి స్తారు. ఏపీకి సంబంధించిన ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, కేంద్రమంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సిఫార్సులపై వీఐపీ బ్రేక్ దర్శనాలు జారీ చేస్తుంటారు.ఇటు తెలం గాణ ప్రజా ప్రతినిధులకు కూడా వీఐపీ దర్శనాల కోటా ఉంటుంది. అయితే.. త్వరలోనే ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. దానికి సంబంధించి ఇవాళ ఎన్నికల నోటిఫికేషన్ రాబోతోంది. దాంతో.. నేటి నుంచి వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేసినట్లు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు ప్రజాప్రతినిధులకు ఇప్పటికే సమాచారం అందించింది టీటీడీ. మొత్తంగా.. నేడు ఎన్నికల నోటిఫికేషన్ రానుండడంతో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరణను రద్దు చేసింది టీటీడీ. అయితే.. సిఫార్సు లేఖలు అనుమతించనప్పటికీ.. ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులు స్వయంగా వస్తే మాత్రం బ్రేక్ దర్శనం కల్పిస్తారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం

విశాలాంధ్ర - గూడూరు : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మొదటి లిస్ట్‌లో గూడూరు నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన పాశం సునీల్ కుమార్ ని ఆయన స్వగృహంలోనే శనివారం తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పార్లమెంట్ సాధికార సమితి సభ్యులు, పట్టణ బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

తుడా చైర్మన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసులు రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం తుమ్మలగుంట నివాసం వద్దకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీని మోహిత్ రెడ్డి సత్కరించారు. రెండు రోజుల క్రితం సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో యండవల్లి శ్రీనివాసులు రెడ్డి వైఎస్ఆర్సీపీలో చేరారు. చంద్రగిరి నియోజకవర్గం కు చెందిన వ్యక్తి కావడంతో మోహిత్ రెడ్డిని కలిసి ఎన్నికల్లో పార్టీ,అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

టవర్ క్లాక్ వద్ద మేరిగ మురళీధర్ అభిమానుల సంబరాలు

విశాలాంధ్ర - గూడూరు : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 175 నియోజకవర్గాల్లో అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. అందులో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళీధర్ పేరు ప్రకటించడంతో గూడూరులో మేరిగ అభిమా నులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం టవర్ క్లాక్ సెంటర్లో సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో మేరిగ మురళీధర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చింత ంరెడ్డి సురేష్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పూర్ణచంద్ర, అల్తాఫ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పులివర్తినానిని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం

- టిడిపి, బిజెపి,జనసేన నాయకులు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : చంద్రగిరి నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని రామచంద్రపురం మండల తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు ధీమా వ్యక్తం చేశారు. శనివారం రామచంద్రాపురం మండల మీడియా సమావేశంలో ఆ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన అంతమొందించేందుకు రాష్ట్ర ప్రయోజనాలు కోసం రాష్ట్రం లో తెలుగు దేశం,బిజెపి,జనసేన పార్టీలు పొత్తులు పెట్టుకున్నట్లు తెలిపారు. చంద్ర గిరి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పులివర్తి నానిని ప్రకటించడం హర్షణీయమన్నారు ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష తిరుమల రెడ్డి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా పులివర్తనాని నిరంతరం ప్రజలకోసం కష్టపడుతున్నా దన్నారు.ఆయన అడుగుజాడల్లో మూడు పార్టీలు నడిచి నానిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. చిత్తూరు పార్లమెంటరీ బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పులివర్తి నాని గెలుపు కోసం అహర్నిశలు జనసేన, తెలుగు దేశం పార్టీ నాయకులతో పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమాపతి నాయుడు,కొట్టె నరసింహ రెడ్డి, కోరా హరిప్రసాద్,జనసేన నాయకుడు హరిప్రసాద్,సాయి ప్రసాద్ రెడ్డి, శంకర్ రెడ్డి,దామినేటి శివ,మునెయ్య, తదితరులు పాల్గొన్నారు

ప్రజాగళం సభకు తరలిరావాలి

- జనసేన నాయకుల పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : వైసీపీ పాలనలో ఇబ్బందులు పడ్డ అన్ని వర్గాల ప్రజలు చిలకలూరిపేటలో జరిగే ప్రజా గళం సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జన సేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు కోరారు. గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలకలూరి పేట సమీపంలోని బొప్పూడి వద్ద జనసేన్, బీజేపీ, టీడీపీల ఆధ్వర్యంలో జరిగే సభలో అన్ని వర్గాల ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ప్రజా వ్యతిరేకత బహిర్గతమవుతుందన్నారు. ఈ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది రాష్ట్ర భవితకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. 2014 ఎన్నికల్లో విజయం సాధించిన మూడు పార్టీల కాంబినేషన్ 2024 ఎన్నికల్లో పునరావృతం కావడం ఖాయమన్నారు. ప్రజా గళం సభను విజయవంతం చేసేందుకు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పిటిసి మోహన్, నాయకులు ఇంద్రవర్ధన్, అవినాష్, సనత్, రాజశేఖర్, పెంచలయ్య, మురళి, సాయి, శివ, వసంత్, శంకర్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కురుగొండ్ల

విశాలాంధ్ర -వెంకటగిరి: వెంకటగిరి పట్టణములోని పాత ఆఫీస్, అన్నా క్యాంటీన్ ఎదురుగా, టీచర్ పునుగోటి సుబ్రమణ్యం, యూనిట్ ఇంచార్జీ పునుగోటి విశ్వనాథం ఆహ్వానం మేరకు డాక్టర్.శశిన్ డెంటల్ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జివర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ , వెంకటగిరి నియోజకవర్గ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ, తెలుగు దేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శాంతి అభిషేకాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో శనివారం పంచ మూర్తులకు, పరివార దేవతలకు శాంతి అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని అలంకార మండపంలో ఈ శాంతి అభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా గంగా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబదేవితో పాటు వినాయకస్వామి, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప, త్రిశూలం, పరివార దేవతల ఉత్సవ మూర్తులకు వేద పండితులు వివిధ రకాల అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ధూప,దీపనైవేద్యాలు సమర్పించారు. ఈ వేడుకల్లో ఆలయఅధికారులు,ధర్మకర్తలమండలిసభ్యులుపాల్గొన్నారు

రాజ్యలక్ష్మి ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర -బాలాయపల్లి : మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి మండలం లోని సుబ్రహ్మణ్యం గ్రామం లో శనివారం సుబ్రహ్మణ్యం స్వామి దేవస్థానం, లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామం లోని సర్వేపల్లి సురేష్, లోకేష్ నాయుడు కుటుంబాలని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీకోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ సమస్యలు పరిష్కారం మార్గం చెసెందుకు కృషి చేస్తామన్నారు.నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె అలిమిలి కొండ పై గల లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, సామాన్య భక్తులు తో కలిసి అన్నదానం స్వీకరించారు.ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు వెందోటి.కార్తీక్ రెడ్డి, మాజీ ఎ యం సి వెందోటి మధుసూదన్ రెడ్డి,రావి దేవిక చౌదరి,చౌకల కృష్ణయ్య, గోపాల్ యాదవ్, వెందోటి హరికృష్ణ రెడ్డి,కిషోర్ రెడ్డి, కాటూరు ప్రసాద్ రెడ్డి తదితరులు

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఆర్డీఓ కిరణ్ కుమార్ హెచ్చరిక

విశాలాంధ్ర - గూడూరు : ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే కోడ్ అమల్లో ఉంటుందని, ఎన్నికల నియమ నిబంధనలను ఎవరు అతిక్రమించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ హెచ్చరించారు. శనివారం గూడూరు పట్టణంలోని వెలుగు కార్యాల యంలో పలు శాఖల అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. పలు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పాత నేరస్తులను బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. ఓటరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. బహిరంగ సభలు ర్యాలీలకు తప్పనిసరిగా ఆర్ఓ, డిఎస్పీ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ ను ఎవరు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గూడూరు తహశీల్దార్ కరుణకుమార్, రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐలు, సబ్ కలెక్టర్ కార్యాలయం రఫీ, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
भारत सरकार का उपक्रम A Government of India Undertaking
RSETI Rural Self Employment Training Institutes

యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ - తిరుపతి.

యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ - తిరుపతి.
తిరుపతి జిల్లాకు చెందిన 22 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి
క్రింది అర్హత కలిగిన అభ్యర్థుల నుండి 11 నెలల కాలానికి
కాంట్రాక్ట్ ప్రాతిపదికన క్రింది ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

1) అటెండర్): 10వ తరగతి ఉత్తీర్ణులై వుండాలి.
తెలుగు భాష చదవడం మరియు వ్రాయడం తెలిసి వుండాలి.
వేతనం: నెలకు 10,000/- (కన్సాలిడేట్)
వయస్సు: 22 నుండి 40 సం॥ మధ్య వుండాలి

2) వాచ్‌మెన్: తెలుగు భాష చదవడం మరియు వ్రాయడం తెలిసి వుండాలి
వేతనం: నెలకు 8,000/- (కన్సాలిడేట్)
వయస్సు: 22 నుండి 40 సం॥ మధ్య వుండాలి

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో పని చేసేవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సిఫార్సులు అనర్హతగా పరిగణించబడును.

ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను సంస్థ కార్యాలయం నుండి పొందవలెను. పూర్తి చేసిన దరఖాస్తులు 30.03.2024 లోపు సంస్థ కార్యాలయంలో అందచేయవలెను. దరఖాస్తుకు 10వ తరగతి, ఆధార్, అర్హత టెస్టోమోనియల్స్, జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో-1 జత పరచవలెను.

చిరునామా :- డైరెక్టర్, యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ
11-48, ద్వారకానగర్, రాయల్ విక్టరీ స్కూల్ దగ్గర, న్యూపేట, చంద్రగిరి (గ్రా॥ & మం॥),
తిరుపతి జిల్లా - 517101, ఫోన్ నెం. 0877-2272588, సెల్ : 9494951289
రీజనల్ హెడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తిరుపతి

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలి: టిడిపి

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు సప్తగిరి ప్రసాద్ మోహన్ రాజ్, మేషక్ లు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో వాలంటీర్లు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు కన్నా తీవ్రంగా పనిచేస్తున్నారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది కూడా ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని చెప్పి స్థానిక అభ్యర్థులు గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరి వాలంటీర్లు అయితే జగన్ సర్కారు గనుక రాకపోతే మీకు అందుతున్న పథకాలన్నీ కూడా రద్దయిపోతాయని చెప్పి ఓటర్లను భయబ్రాంతులను గురి చేస్తున్నారు. అభ్యర్థులతో కలిసి వాలంటీర్లు గడపగడపకి వెళ్లి కరపత్రాలు కూడా అందిస్తున్నారు. వీళ్ళు ఎన్నికల పైన తీవ్ర ప్రభావం చూపుతున్నారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ నిర్వహించడంలో వీళ్లు అటంకి గా మారరన్నారు. ఎన్నికల అధికారి తక్షణం జోక్యం చేసుకొని ఎవరైతే వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారో వాళ్లపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా చిత్తూరు మున్సిపల్ కమిషనర్ క్రమశిక్షణ కలిగిన వైసీపీ కార్యకర్తలాగా పనిచేస్తూ వాలంటీర్లను, వెలుగు సిబ్బందిని ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి అనుమతిస్తున్నారు. ఈమెను గనుక మున్సిపల్ కమిషనర్ గా కొనసాగితే ఎన్నికలు సజావుగా జరగవని ప్రజలకు ఈ అధికారిపై పూర్తి విశ్వాసం లేదన్నారు. తక్షణమే కమిషనర్ ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో చిత్తూరు రూరల్ టిడిపి సెక్రెటరీ బాలకృష్ణ నాయుడు, తాళం బెడ్ టిడిపి అధ్యక్షుడు మని తదితరులు పాల్గొన్నారు.

అమరజీవికి ఘనంగా నివాళులు

విశాలాంధ్ర - గంగవరం : అమర జీవి పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య సంస్కృతి సమితి అధ్యక్షులు తులసీనాథామ నాయుడు మాట్లాడు తూ పొట్టి శ్రీరాములును స్పూర్తిగా తీసుకొని తెలుగు బాషా రక్షణ కు అందరూ కృషి చేయాలని కోరారు.

అమరజీవి పొట్టిశ్రీరాములు జీవితం ఆదర్శనీయం: పెంచలకిషోర్

విశాలాంధ్ర - తిరుపతి : అమరజీవి పొట్టి శ్రీరాములు వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీ యం అని తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ అన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు వారి జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డి.ఆర్.ఓ హాజరై పొట్టి శ్రీరా ములు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగఫలమే మన తెలుగు రాష్ట్రం అని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం, స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి భాస్కర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ జయరా ములు, బిసి సంక్షేమ శాఖ అధికారులు జ్యోత్స్న, బిసి హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన తాటిపర్తి వైసీపీ ఎంపీటీసీ చెంచులక్ష్మి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం తాటిపర్తి ఎంపీటీసీ చెంచులక్ష్మి, ఆమె భర్త శోభన్ బాబు సుమారు 200మంది తమ అనుచరులతో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శోభన్ బాబు మాట్లాడుతూ... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయం కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడం... రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడమే తమ లక్ష్యమన్నారు. త్వరలో మరింత మందిని తెలుగుదేశం పార్టీలో చేరుస్తామని శోభన్ బాబు చెప్పారు. టీడీపీలో చేరిన వారిలో సురేంద్ర, బాలాజీ, రామమూర్తి, రమేష్ నాయుడు, భార్గవ్, ప్రకాశ్‌బీ సుబ్రహ్మణ్యంనాయుడు., సుధాకర్, మనోహర్ నాయుడు, మునిరత్నం నాయుడు, పునీత్, నిరంజన్, హరినాయుడు, మురళీనాయుడు, బాబునాయుడు, రాకేష్, చెంచయ్య, దాము, రాకేష్, చెంచయ్య తదితరులు ఉన్నారు.

సిఏఏ, ఎన్ఆర్‌సికి వ్యతిరేకంగా

పోరాటాలకు సిద్ధమవ్వాలి

– అఖిలపక్ష విద్యార్థి సంఘాలు

విశాలాంధ్ర-తిరుపతి : అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు తిరుపతిలో ఉన్నటువంటి ఎస్వీ యూనివర్సిటీలో అన్నమయ్య భవనం నందు అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఎస్వి యూనివర్సిటీ కార్యదర్శి సుందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . అఖిలపక్ష విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ భారత దేశం భిన్నత్వం లో ఏకత్వం దిశగా అందరికీ సమానంగా అన్ని హక్కులు కల్పించిన రాజ్యాంగం ను అపహాస్యం చేసేందుకే బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరీతంగా ఎన్నికల జిమ్మికులో భాగంగా ముందుకు తెచ్చిందని విద్యార్థి సంఘ నాయకులు అన్నారు. భారత. రాజ్యాంగం మౌళిక స్వభావం గల లౌకిక దేశాన్ని మత ప్రాతిపదికంగా విభజించి పాలించే బ్రిటిష్ వారి తత్వాని తీసుకొచ్చే కుట్ర జరుగుతుంది అని వారు వాపోయారు. బీజేపీ ప్రభుత్వంలో రాజ్యాంగం పూర్తిగా మార్చే కుట్ర దిశగా సిఏఏ, ఎన్ఆర్‌సి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కు వ్యతిరే కంగా పెద్ద ఎత్తున విశ్వవిద్యాలయాలులో విద్యార్థులు, మేధావులు, అనేక ప్రజా సంఘాలు, లౌకిక, ప్రగతిశీల వాదులు పెద్ద ఎత్తున పోరాడి ఆ రోజు తాత్కాలితంగా అమలు కాకుండ కృషి చేసారని, కానీ దగ్గర్లో రానున్న ఎలక్షన్స్ లో బీజేపీ అపజయలు కప్పిపుచ్చుకునేందుకు సిఏఏను అమలు చేస్తామని కుట్రలు మొదలు పెట్టిందని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడుతాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు నవీన్ ప్రవీణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ ప్రెసిడెంట్ నాగేంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు సింకు రవీంద్ర , బీసీ విద్యార్థి సంఘం తిరుమలేష్, విజయ్, ఎస్టి విద్యార్థి సంఘం నాయకుడు సురేష్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు హరికృష్ణ, యూనివర్సిటీ నాయకులు చంద్ర నాయక్, సునీల్, గిరి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి వైసీపీ అభ్యర్థిగా బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి శాసనసభ వైసీపీ అభ్యర్థిగా మళ్లీ బియ్యపు మధుసూదనరెడ్డికి అధిష్టానం అవకాశం కల్పించింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించిన తరువాత 25పార్లమెంటు, 175 శాసనసభ స్థానాలకు సంబంధించిన అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు. ఇందులో శ్రీకాళహస్తి సిట్టింగ్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి పేరు కూడా ప్రకటించారు. బియ్యపు మధుసూదనరెడ్డి శ్రీకాళహస్తి నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయడం ఇది మూడవ సారి. 2014లో జరిగిన ఎన్నికల్లో ఈయన టీడీపీ అభ్యర్థి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై విజయం సాధించారు. ఇపుడు మళ్లీ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థిగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, వైసీపీ అభ్యర్థిగా బియ్యపు మధుసూదనరెడ్డి బరిలో నిలిచారు. శ్రీకాళహస్తిలో వీరిద్దరి మధ్యనే ప్రధాన పోటీ ఉండనుంది. ఈ ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఓటర్లు ఎవరిని ఆశీర్వదిస్తారో వేచి చూడాలి.

శశి మల్టీస్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మున్సిపాలిటీ లోని ఆఫీస్ ప్రాంగణం దగ్గర డాక్టర్ శశిస్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ వైద్యశాల నూతన ప్రారంభోత్సవ వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా.. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి.. గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, వెంకటగిరి రాజా సంస్థానాధీశు కులు గౌరవ శ్రీ సాయి కృష్ణ యాచేంద్ర . అనంతరం ఇరువురు రిబ్బన్ కట్ చేసి డాక్టర్ శశిస్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ వైద్యశాలను ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. కళాధర్, పలువురు డాక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

పెరుమాళ్ళపల్లి నుంచే నా రాజకీయ జీవితం ప్రారంభం

– తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చొరవతో తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ల పల్లి పంచాయతీ పరిధిలోని ఎస్వీ నగర్ లో 40 ఏళ్ల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. శుక్రవారం ఎస్వీ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో 22 ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్ కాపీలను, ఇంటిహక్కు పత్రాలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందజేశారు. ఈ క్రమంలో ఎస్వీ నగర్ ప్రజలు సంబరాల్లో మునిగితేలారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సర్వే నంబర్ 534ను తోపు పోరంబోకు స్థలాన్ని నిషేధిత జాబితా నుంచి గ్రామకంఠంగా మార్పు చేస్తూ 5.26 ఎకరాల్లో ఏర్పాటైన నివాసాలకు రిజిస్ట్రేషన్ చేసుకునే వెసలుబాటు లభించింది. ఏళ్లుగా పోరాటం చేస్తూ వచ్చాము గానీ, నేడు ఎమ్మెల్యే, తుడా ఛైర్మెన్ ల చొరవతో సమస్య పరిష్కారం అయిందని హర్షం వ్యక్తం చేశారు. ఎస్వీ నగర్ ఏర్పడి 40 ఏళ్లు పైగా అవుతోంది.. అప్పట్లో ప్రభుత్వం ఇంటి స్థలాలకు పట్టాలు ఇస్తూ.. ఇండ్లు కూడా నిర్మించి ఇచ్చిందన్నారు. హౌసింగ్ లోను కోసం సంబంధిత శాఖలో అప్ప గించిన ఇంటి పట్టాలు కాలక్రమంలో కనిపించకుండా పోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. అంతకు ముందు రూ.3 లక్షలతో నిర్మించిన రచ్చబండ ను ప్రారంభించారు. అంతే కాకుండా నవరత్నాలు - అందకరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు ప్రభుత్వం హక్కు కల్పించిన ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఏళ్ల నాటి సమస్య మనందరి ఐక్యతతో పరిష్కారానికి నోచుకుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి ఎనలేనిదని కొనియాడారు. ప్రొసీడింగ్స్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. నా రాజకీయ జీవితం పెరు మాళ్ళ పల్లి పంచాయతీ నుంచి ఎంపీటీసీ గా ప్రారంభమైం దన్నారు. తరువాత తుడా ఛైర్మెన్ గా, నేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా మే ముందుకు వస్తున్నాను.. మీ ఆదరాభిమానాలు ఎల్లపుడూ ఉండాలని ఆశిస్తు న్నాను.. మీ బిడ్డగా, మీ సమస్య నాదిగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి మునీశ్వర్ రెడ్డి, సర్పంచ్ జోగి మోహన్, ఉప సర్పంచ్ వెంకట రమణా రెడ్డి, తహశీల్దార్ చాందిని, సెక్రటరీమధుసూదన్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా వైసీపీని ఓడిస్తాం

-మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కలిసికట్టుగా అధికార పార్టీ వైసీపీని ఓడిస్తామని... కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు స్పష్టం చేశారు. శ్రీకాళహస్తిలో కూటమి అభ్యర్థిగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేరును అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో శనివారం రాజకీయ భవిష్యత్తు కార్యాచరణపై ఓ నిర్ణయానికి రానున్నట్లు శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఓ ప్రకటన చేశారు. ఈ ప్రకటన రాజకీయ వర్గాల్లో దుమారం లేపింది. ఆయన పార్టీ మారుతారని.. .టీడీపీ అసంతృప్త నేతలతో కలిసి కాంగ్రెస్ లో చేరుతారన్న చర్చ నడిచింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మే స్వయంగా ఎస్సీవీ ఇంటికి వచ్చి పార్టీలోకి ఆహ్వానిస్తారని ప్రచారం జరిగింది. అయితే ఈ వదంతులకు ఫుల్ స్టాప్ పెడుతూ ఎస్సీవీ నాయుడు కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి శనివారం ఆయన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మా మధ్య ఎలాంటి విభేదాలు లేవని... కూటమి ఎవరికి టిక్కెట్ ఇచ్చినా గెలిపించుకోవ లసిన బాధ్యత మాపై ఉందని సంయుక్తంగా తెలియజేశారు. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న ఆరోపణలను ఎస్సీవీ నాయుడు ఖండించారు. తాను టీడీపీలోనే కొనసాగుతానని... శ్రీకాళహస్తిలో, రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడడమే లక్ష్యంగా అందరం కలిసిక ట్టుగా పనిచేస్తామని స్పష్టం చేశారు. టికెట్టు రాలేదన్న నైరాశ్యంలో ఉన్న జనసేన నియో జవర్గ ఇన్చార్జి వినుత ఇంటిముందు ఓ కార్యకర్త చేసిన అనుచిత ప్రవర్తనకు పార్టీకి ఏమీ సంబంధం లేదని... ఆ ఘటన పట్ల చింతిస్తున్నట్లు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. దీనిని వినుత దంపతులు వివాదం సృష్టించకుండా కూటమిగా ముందుకు సాగాలని... లేకుంటే అధికార పార్టీ అవకాశంగా మార్చుకుంటుందని హితవు పలికారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నేతలు, ఎస్సీవీ వర్గీయులు పాల్గొన్నారు.

టిడిపిని ఆదరించండి

విశాలాంధ్ర - కార్వేటినగరం : గంగాధర నియోజకవర్గంలో 2024 ఎన్నికలలో టిడిపి జెండాను ఎగరవేసి నారా చంద్రబాబునాయుడు కి కానుకగ ఇస్తామని జీడి నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. శనివారం కార్వేటినగరం మండలంలోని గాజుల కండిగా,సుద్దగుంట,చింతతోపు, పెద్దహరిజనవాడ గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్ గారికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ఓటర్లు డాక్టర్ థామస్కో కర్పూర హారతులు పట్టి, పూల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని లాగా ఒక అవకాశం ఇవ్వండి మీకు నియోజకవర్గంలోని అభివృద్ధి చేసి చుపిస్తామని ఓటర్లు కోరారు.టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పేదలకు ఓవరమన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో అవినీతి అక్రమాలు పెరిగిపోయి ందని సామాన్య ప్రజలంతా టిడిపి జనసేన వెంట ఉన్నారని పేర్కొన్నారు.సుద్దగుంట, గాజులకండిగాలో మాతమ్మ,శ్రీకృష్ణుని ఆలయాలలో ప్రత్యేక పూజలు చేపట్టారు. సిద్దగుంట లో వైసిపి నుంచి టిడిపిలోకి ఒక కుటుంబాన్ని కండువా కప్పి థామస్ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జనసేన జీడి నెల్లూరు ఇంచార్జ్ పొన్న యుగంధర్, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి జనార్ధన్ రాజు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు, పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి,సీనియార్ టిడిపి నాయకులు నర్సింహులు, వాసుదేవ రెడ్డి జిల్లా తెలుగు యువత కార్యదర్శి బీగాల రమేష్, డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమలనాద్, నాయకులు జగన్నాథం,త్యాగరాజు, మురళి సోమశేఖర్ యాదవ్, చెంగలరాయల్,సందాని రవి సోము కేజీ కుమార్ నరసింహులు కృష్ణమరాజు, జనసైనికులు, టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో గాజులకండిగాలో బాబు షూరిటీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ థామస్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సహంగా వైసిపీ నాయకులు బైక్ ర్యాలీలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సోమల నుండి ఇరికిపెంట , మేటిమంద మీదుగా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు వైకాపా అధ్యక్షుడు గంగధర్ రాయల్ ఆధ్వర్యంలో బారి ఎత్తున స్కూటర్ ర్యాలీ ని నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల నేపథ్యంలో రాజంపేట నియోజకవర్గ పరిది లోఎం.పిగా.మిదున్ రెడ్డి కి పుంగనూరు నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే గా డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలం లో తాజా, మాజీ సర్పంచ్ లు, ఎం.పి.పి.లు, జెడ్పిటిసి లు, ఎం.పి.టి.సి.లు గృహసారధులు, కన్వీనర్ లు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డీవి సత్రంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సూళ్లూరుపేట రోటరీ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేస్తున్నట్లు ఓ ప్రకటలో శనివారం తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఎవరైనా కంటి చూపుతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి కంటి ఆపరేషన్ చేస్తున్నామని ఆ సభ్యులు పేర్కొన్నారు. తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నేత్ర శస్త్ర చికిత్సలు చేస్తామనారు. కంటి ఆపరేషన్లు చేయించుకునే వారికి ఉచితంగా భోజనం, ప్రయాణ ఖర్చులు కూడా అందజేస్తాం అన్నారు.వైద్య శిబిరానికి వచ్చే వారు వారి యొక్క ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లను కచ్చితంగా తీసుకొని రావాలని రోటరీ కప్ సభ్యులు వినయ్ సాగర్ ,ఏ సురేష్, దశరథ రెడ్డి తెలిపారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18వ తేదీ నుంచి జరుగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రంలలో మౌలిక వసతులు కల్పించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్) అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాలలో 40,63 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయుచున్నారని, అందులో శ్రీకాళహస్తి నియోజకవర్గం లో 26 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారని, వాటిలో 10 పరీక్ష కేంద్రాలు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయని, అలాగే 12పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ విద్యా సంస్థలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం నాడు నేడు పథకాల కింద ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దామని గొప్పలు చెబుతున్నారు కానీ పరీక్షలు రాయటానికి వెళ్తున్న విద్యార్థులకు కనీసం పరీక్ష కేంద్రాలలో కొన్ని విద్యాసంస్థలలో ఫ్యాన్లు కూడా లేనటువంటి ప్రసితి ఈ జిల్లాలో ఉందన్నారు. అదేవిధంగా బెంచీలు కూడా చాలా చిన్నగా ఉండడం వలన విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్పొరేట్ పరీక్ష కేంద్రాలలో బెంచీలు చాలా చిన్నగా ఉన్నాయి. అదే విధంగా ఫ్యాన్లు ఏ ఒక్క గదిలో కూడా లేనటువంటి పరిస్థితి ఉందన్నారు. పరీక్షా కేంద్రాలలో వెలుతురు లేని గదులు ఏవైనా ఉంటే తక్షణమే ప్రతి గదిలోను లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర ఒక మెడికల్ ఫస్ట్ ఎయిడ్ ఆఫీసర్ను ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర మంచినీటి సదుపాయం కచ్చితంగా కల్పించాలన్నారు. తక్షణమే జిల్లాలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రంలోనూ బెంచీలు, లైట్లు, ఫ్యాన్లు, మంచినీటి సౌకర్యం ఉండేటట్టు చూడాలన్నారు. గతంలో మొన్న జరిగిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులను కింద కూర్చోబెట్టారన్నారు. అలా కాకుండా ప్రతి విద్యార్థి కూడా బెంజి పైన కూర్చొని పరీక్ష రాయాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు మీవి ఫీజులు ఇంకా పెండింగ్ ఉన్నాయని, హాల్ టికెట్లు ఇవ్వకుండా ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను భయపెడుతున్నారని తెలిపారు. అటువంటి విద్యా సంస్థల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే డీఈఓ ఏ ఒక్క విద్యార్థికి కూడా హాల్ టికెట్ పెండింగ్ పెట్టకుండా హాల్ టికెట్లు విద్యార్థులకు అందజేయాలని పేర్కొన్నారు. హాల్ టికెట్లు ఇవ్వకపోతే తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా విద్యాసంస్థల ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

మెగా జాబ్‌లో 338 విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శనివారం నిర్వహించిన మెగా జాబ్ లో 338 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు డిగ్రీ కళాశాలలో జేకేసి ఏపీ ఎస్ ఎస్ డి సి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 477 పాల్గొనగా అందులో 338 విద్యార్థులకు సంబంధిత కంపెనీ వారు ధ్రువీకరణ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. జాబ్ మేళా లో 25 కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగా లకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానం పై పట్టు కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ఉద్యోగాలు సాధించినవిద్యార్థులను అధ్యాపక బృందంఅభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వేణుగోపాల్, సత్యవేడు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సురేష్ కుమార్ పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జేకేసి సమన్వయకర్త శ్రీమతి సంధ్య ఆదూరి, పుత్తూరు కళాశాల వైస్ ప్రిన్సిపాళు ు డాక్టర్ వీరయ్య, కోటేశ్వరయ్య, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ .సురేష్ బాబు డాక్టర్ సుజనా దీనదయల్, లత ఇతర బోధన బోధనేతర సిబ్బంది కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర - వాకాడు: ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరా ములు జయంతి సందర్భంగా వాకాడు మండల పరిషత్ కార్యాల యంలో శనివారం పొట్టి శ్రీరాములు పటానికి పలువురు ప్రజా ప్రతి నిధలు,ధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వాకాడు సోసైటీ అధ్యక్షులు,వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి,జడ్పిటిసిసభ్యులు రౌతు రామకృష్ణలు మాట్లాడుతూ తెలుగు ప్రజలకోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మహానుభావులు పొట్టి శ్రీ రాములు అన్నారు.ఆంధ్ర అవతరణ కోసం అసువులు బాసిన తెలుగు వారి ముద్దు బిడ్డ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తోట గోపీనాథ్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అవులపల్లిలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం కు చేరిన అవుల పల్లి లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లో 16.3.24 వతేది నుండి 26.3.24 వతేది వరకు ఉభయదారుల సహకారాలుతో టి.టి.డి. ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బ్రహోత్సవాలను నిర్వహిస్తారని కార్యనిర్వనాధికారి తెలిపారు. 22 వతేదీన స్వామి వారి కల్యాణోత్సవం ను అదే రోజు స్వామి వారి గరుడ సేవ లను నిర్వహిస్తరని తెలిపారు. 23 వతేది రథోత్సవం ను అలాగే 25 చక్రస్నానం వంటివి స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ స్వామి వారి బ్రహ్మోత్సవాలు కు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ కోరికలను తీర్చుకొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు

యూకలిప్టస్ ట్రాక్టర్ లోడ్ పట్టివేతపై

విచారణ వేగవంతం చేసాం

సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ డివిజన్ పరిధికి సంబంధించి అరుదురు ప్లాంటేషన్లో ఇటీవల అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉంచిన యూకలిప్టస్ లోడ్తో ఉన్న ట్రాక్టర్ను తమ సిబ్బంది పట్టివేత పై విచారణను వేగవంతం చేశామని స్థానిక అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య స్పష్టం చేశారు. యూకలిప్టస్ కలపను అటు అభివృద్ధి సంస్థ అధికారులు అక్రమంగా తరలిస్తున్నట్టు సామాజిక మాధ్యమంలో సత్య దూరమైనా వార్తలు హల్ చల్ చేయడంపై ఆయన శనివారం మీడియాకు వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఏపీ ఎఫ్డిసిడిఎం బ్రహ్మయ్య మాట్లాడుతూ అరుదురు ప్లాంటేషన్లో నాలుగు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు కొందరు ట్రాక్టర్ ద్వారా యూకలిప్టస్ కలపను కట్ చేసి తరలిస్తున్నట్టు సమా చారం అందడంతో వెంటనే సిబ్బందిని సంఘటన స్థలానికి పంప డం జరిగింది అన్నారు.తద్వారా ఏపీఎఫ్డిసి సిబ్బంది యూకలిప్టస్ లోడ్తో ఉన్న ట్రాక్టర్ను అటవీ అభివృద్ధి సంస్థ కార్యాలయానికి తరలించామ న్నారు.దీనిపై విచారణ కూడా ప్రారంభించామన్నారు. ఇందులో బాగానే అరుదురు ప్లాంటేషన్ సంబంధించిన డిపిఎం కు సోకాజ్ నోటీసు ఇవ్వడంతోపాటు చార్జిసీటు కూడా ఇవ్వడం జరిగింది అన్నారు.ఇప్పటికే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం కూడా జరిగిపో యింది అన్నారు. ఇంకా దీనిపై సమగ్ర విచారణ కొనసాగుతున్నట్టు బాధ్యులు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.అయితే దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదంటూ సామాజిక మధ్యమంలో కొందరు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. యూకలిప్టస్ దిగుబడికి సంబం ధించి గతంతో పోలిస్తే ప్రస్తుతం రెట్టింపు వచ్చిందన్నారు.ఈ నేపథ్యంలో 2012-13 లో అరుదురు 2005 ప్లాంటేషన్ లో హెక్టర్కు 75 వస్తే, అదే 2023-24 లో 86.17 శాతం దిగుబడి వచ్చింద న్నారు. 2006 ప్లాంటేషన్లో 59.22 శాతం రాగా ప్రస్తుతం 123.34 శాతం దిగుబడి వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.గత ఆరేడు సంవత్సరాల ముందు యూకలిప్టస్ దిగుబడి కంటే 2023-24 లో అత్యధికంగా కలప దిగుబడి రెట్టింపు అయింద న్నా రు.అందువల్ల యూకలిప్టస్ కలపకు సంబంధించి సామాజిక మాధ్యమంలో వస్తున్న కసత్యదూ రమైన ఆరోప ణను ఆయన కొట్టిపారేశారు.అయినా కూడా గుర్తు తెలియని దొంగలు కొందరు యూకలిప్టస్ కల్పన నరికి తరలిస్తున్నట్టు సమాచారం అందగానే వెంటనే స్పందించడం జరిగింది అన్నారు.అటవీ అభివృద్ధి సంస్థపై నిరాధారమైన ఆరోపణ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామన్నారు.ప్రస్తుతం సామాజిక మధ్యమంలో అటవీ అభివృద్ధి సంస్థపై దుష్ప్రచారం చేయడం తగదని ఆయన హెచ్చరిం చారు. అయితే తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత అటవీ అభివృద్ధి సంస్థ డివిజన్ పరిధిలో యూకలిప్టస్ కలప దిగుబడులు అధికం కావడంతో పాటు లాభాల బాటలో సంస్థ నడుస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.

ఘనంగా జాతీయ టీకా దినోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగు గంగ కాలనీ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "జాతీయ టీకా దినోత్సవం"ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము జువాలజి, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవన విధానంలో వ్యాక్సిన్లు వేసుకోవడం తప్పనిసరి అని, భారత దేశంలో పోలియో, స్మాల్ పాక్స్ వ్యాధులను వ్యాక్సిన్ల ద్వారానే తగ్గించగలిగామని విద్యార్థినులకు వివరించారు. జువాలజి విభాగాధిపతి టి.శైలజ మాట్లాడుతూ వాక్సిన్ లు వేసుకోవడం వల్ల ప్రమాదకర వ్యాధుల నుంచి బయట పడవచ్చని తెలిపారు. ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ డాక్టర్ మాలతి గాబ్రియేల్ మాట్లాడుతూ స్త్రీలలో గర్భాశయ కాన్సర్లను నివారించడానికి యుక్త వయసులో వేసుకునే వ్యాక్సిన్లు చాలా బాగా సహకరిస్తాయని పేర్కొన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ నీరజ మాట్లాడుతూ విద్యార్థినులు ఈ సందర్భంగా తెలుసుకున్న విషయాలను ఇతరులకు తెలియజేయాలి అని వివరించారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

వాకాడులో రామ్‌కుమార్ రెడ్డి అభిమానులు సంబరాలు

విశాలాంధ్ర -వాకాడు: వాకాడులో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అభిమానులు సంబరాలు చేసుకున్నారు.రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్,తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షులు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి వెంకటగిరి అసెంబ్లీ వైకాపా టికెట్ ఖరారు కావడంతో శనివారం మధ్యాహ్నం ఆయన స్వగ్రామమైన వాకాడలో రామ్ కుమార్ రెడ్డి ప్రధాన అనుచరుడు వాకాడు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి.బానా సంచి కాల్చి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు.తమ నాయకుడు ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయన విజయం కోసం ఈరోజు సాయంత్రం శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

కరెంట్ మీటర్ రీడర్ల జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట కరెంట్ ఆఫీస్ ఆవరణం నందు, శనివారం మీటర్ రీడర్ల జనరల్ బాడీ సమావేశం జరిగినది.ఈసమావేశానికి మీటర్ రీడర్స్ రాష్ట్ర కార్యదర్శి షేక్ హజరత్ వలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ హాజరత్వలి మాట్లాడుతూ,విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్లపై అధికార వేధింపులు తగ్గాలన్నారు.సి.ఎం.డి. ఉత్తర్వుల ప్రకారం విద్యుత్ సంస్థలో పది రోజులు బిల్డింగ్ తీయమని స్పష్టంగా ఉందని అన్నారు. క్రింది స్థాయి అధికారులు మీటర్ రీడర్లను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఒత్తిడికి గురవుతున్న మీటర్ రీడర్లకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు.తక్షణమే ఈవేధింపులను అరికట్టాలని, లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వము, తమ యాజమాన్యం మీటర్ రీడర్ల సమస్యలను గుర్తించి, ప్రత్యామ్నాయ ఉపాధి చూపిస్తామని,వేతనాలను ఎస్క్రో అకౌంట్ ద్వారా నేరుగా ఇస్తామని, పని దినాలు 12 రోజులకు పెంచుతాము అని హామీ ఇచ్చినట్టు తెలిపారు. తమ బాధలను గుర్తించిన యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో నాయుడుపేట రీడర్స్ కంట్లాం లక్ష్మణ్,మాసారం కృష్ణంరాజు,మురళి,బాబు,వంశీ,ప్రసాద్, భరత్,బాభి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమ నిబంధనలు విధిగా పాటించాలి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం తహశీల్దార్ ఉదయభారతి, ఇంచార్జి ఎంపీడీఓ అనసూయ లు డిప్యూటీ తహశీల్దార్ శాంతి, ఆర్ ఐ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శులు,విఆర్ఓ,విఆర్ఏ లతో,ఎంపీడీఓ కార్యాలయం లోని సమావేశ మందిరం నందు సమావేశం నిర్వహించారు.ఈ క్రింది సూచనలు తెలియజేశారు.ఎన్నికల నియమ వలిని ఖచ్చితంగా అమలు పరచాలి. విధులు-బాధ్యతలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దు.సోషల్ మీడియా వేగవంతంగా ఉంది, వాటి ద్వారా వెంట వెంటనే సమాచారం అందుతుంది కాబట్టి, అప్రమత్తంగా ఉండాలి. స్వాతంత్ర సమర యోధులు ఫోటోలు మినహా ఏ ఒక్క రాజకీయ నాయకులు ఫోటో లు లేకుండా జాగ్రత్త పడాలి.విఆర్ఓ,విఆర్ఏ,పంచాయతీ కార్యదర్శులు సమన్వయముతో వ్యవహారిం చాలి .వాలంటీర్ లను ఏ చిన్న విషయంలో కూడా ఉపయోగించ రాదు.రాజకీయ నాయకుల పట్ల జాగ్రత్తలు వహించాలి.తాయిలాలు అందజేయకుండ చూసుకోవాలి.24 గంటలు అప్రమత్తంగా ఉండాలి.రాజకీయ నాయకులతో కలసి తిరగడం కానీ, విందు, వినోదాలలో పాల్గొనకూడదు. జిల్లా ఉన్నత అధికారులు సూచనలు సలహాలు ఎప్పటిక`ప్పుడు తెలియజేస్తానని, మీ మీ పరిధిలో అప్రమత్తంగా ఉండాలి అని పదే పదే తెలియజే శారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ సమావేశాలకు తావు లేకుండా చూసుకోవాలి. మండలం నుండి ఎలాంటి రిమార్కు లేకుండా విధులు నిర్వహించాలని కోరారు.ఎన్నికల నిబంధనలు మేరకు రాజకీయ నాయకులు విగ్రహాలు కు ముసుగులు వేయాలి.శిలాఫలకాలందు రాజకీయ నాయకులు బొమ్మలు కనబడకుండ జాగ్రత్తలు చేపట్టండి.విద్యుత్ స్థంబాలకు ఏదైనా రాజకీయ నాయకులు బొమ్మలు, జెండాలు,ఫ్లెక్సీ లు లేకుండా చూసుకోవాలి.బహిరంగంగ గోడలపై రాజకీయ వ్రాతలు లేకుండా చూసుకోవాలి.ఎన్నికల నిబంధనలు అమలు సమయంలో సంక్షేమ పధకాలు పింఛను పంపిణీ సమయంలో వాలంటీర్ లు లేకుండా చూసుకోవాలి.

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే

ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్టే

- సత్యవేడు నియోజకవర్గం ఎన్నికల అధికారి నరసింహులు

విశాలాంధ్ర- సత్యవేడు: రానున్న సార్వత్రిక ఎన్నికల సంబంధించి ఓటర్లను ప్రలోభలకు గురి చేస్తే ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్టే అవుతుందని సత్యవేడు నియోజకవర్గం ఎన్నికల అధికారి నరసిం హులు స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఆమలకు సంబంధించి స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అసిస్టెంట్ రెవెన్యూ అధికారి, తహసిల్దారు రామాంజనేయులు ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పక్ష నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి నరసింహులు మాట్లాడుతూ శనివారం నుంచి ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఆమలలో ఉంటుం దన్నారు. ముఖ్యంగా ఓటర్లకు డబ్బులు పంచడం,గిఫ్ట్ ఇవ్వడం నిషేధం అన్నారు.దీనిపై పటిష్టమైన నిఘా ఉంటుంది అన్నారు.దీంతో పాటు పోటీ చేసే అభ్యర్థులు ఆర్థిక గ్రాంట్లు ప్రకటించడానికి వీల్లేదు అన్నారు.రాజకీయ సమావేశాలకు ప్రభుత్వ కార్యాలయాలను విని యోగించుకోవడానికి అనుమతి లేదన్నారు. అలాగే పార్టీ జెండాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకోకూ దదు అన్నారు.ప్రైవేటు బిల్డింగ్లో సంబంధిత యజమాని రాతపూర్వక అనుమతితో పార్టీ జెండాలను ఏర్పాటుకు అనుమతి ఉంటుందన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆయా పార్టీకి సంబంధించిన బ్యానర్లు,కటౌట్లను తొలగించడం జరుగుతుందన్నారు. అలాగే రాజకీయ పార్టీ నేతల విగ్రహాలకు ఎన్నికల పూర్తి వరకు ముసుగు వేస్తామన్నారు.గ్రామ వాలంటీర్లు ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది అన్నారు. ఎన్నికల కోడ్ సక్రమంగా అమలు చేయడానికి రాజకీయ పార్టీ నేతలు కూడా సహకరించాలన్నారు. ఇందుకోసం గుర్తింపు పొందిన రాజకీయ పక్షం నేతలు ఒక్కొక్కరు, అధికారులతో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రం లో ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18వ తేదీన నోటిఫికేషన్ విడు దల అవుతుంది అన్నారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్లను స్వీకరిస్తా రన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ ఉపసంహరణ, మే 13వ తేదీ పోలింగ్,జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఫలితాలు ఉంటు ందని ఆయన వివరించారు. నామినేషన్ దాఖలలో ఎస్సీ నియోజక వర్గమైన సత్యవేడుకు పోటీ చేయు అభ్యర్థులు 5000 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది అన్నారు.ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తామన్నారు.అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే నామినేషన్ ఛాంబర్ లోకి అనుమతి ఉంటుందన్నారు.ఈ సమావే శంలో ఎస్సై వీరాంజనేయులు,బిజెపి మండలాధ్యక్షుడు మునిప్రతాప్, వైఎస్ఆర్సిపి నాయకుడు శ్యాంప్రసాద్ రెడ్డి,కాంగ్రెస్ నాయకుడు నాగలాపురం శేషాద్రి,ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు సంబరాలు

విశాలాంధ్ర -బాలాయపల్లి : వెంకటగిరి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా నేదురుమల్లి రాంకు మార్ రెడ్డిని పార్టీ అధిష్టానం ప్రకటించడం తో మండల కేంద్రంలోని వైస్సార్ విగ్రహం దగ్గర వైస్సార్సీపీ మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల సంబరాల్లో మునిగిపో యారు. బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకు న్నారు. తమ నేతకు అధిష్టానం సీటు కేటాయించటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంకుమార్ రెడ్డి గెలుపు కోసం మరింత ఉత్సాహంగా పని చేసి, అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుంటామని నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి నాయకత్వం లో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వెంకటగిరి వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్, రాజీకీయ ఉద్దండుడు, వెందోటి మధు సూధన్ రెడ్డి పాల్గొనడంతో కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపయ్యింది. ఇక మండలంలో వైసీపీ భారీ మెజారిటీ సాధిస్తుందని,మండలం లో కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈకార్యక్రమంలో రావిదేవికా చౌదరి,సొసైటీఅధ్యక్షులువల్లంటి రాంబాబు, సర్వేపల్లి సురేష్,వెందోటి హరికృష్ణ రెడ్డి, మల్లెల వెంకటేశ్వర్లు, కాటూరు ప్రసాద్ రెడ్డి, లోకేష్ నాయుడు, రామకృష్ణ నాయుడు, మద్దూరు వెంకటేశ్వర్లు,సర్పంచ్కృష్ణయ్య, చెన్నూరు మస్తాన్ పాల్గొన్నారు

సదుం జడ్పీ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేసిన డివైఇవో

విశాలాంధ్ర - సదుం : సదుం మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో డివైఇవో పురుషోత్తం శనివారం పరిశీలించారు . పాఠశాల ఆవరణ తనిఖీ చేశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు సూచించారు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో పాటు కలసి భోజనం చేశారు హెచ్ఎం జయ కుమార్ రెడ్డి ఎంఈఓ లు శ్రీరాములు, దామోదర్లు ఉన్నారు.

ఎన్నికల కోడ్ కారణంగా

అన్న క్యాంటీన్ మూసివేత

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణములోని పాత ఆఫీస్, ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ వద్ద, కురుగొండ్ల రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా అన్నా క్యాంటీన్ పెట్టి నేటికి 521 రోజులు అయినందున, అదే విధంగా ఎన్నికల కోడ్ వస్తుంది కాబట్టి ఈరోజు చివరి రోజుగా ఉచిత బోజనాలను ఏర్పాటు చేసి మళ్లీ టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ ఓపెన్ చేపిస్తామని తెలియచేసి అన్నా క్యాంటీన్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవ ర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ , వెంకట గిరి నియోజకవర్గ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

టీడీపీలోకి వైసీపీ యువ నేత కన్నలి మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ రాష్ట్ర యువత కార్యదర్శి కన్నలి మోహన్ రెడ్డి శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈయనకు కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. కన్నలి మోహన్ రెడ్డి టీడీపీలో చేరడంతో వైసీపీకి భారీగా ఎదురు దెబ్బ తగలనుంది. ముఖ్యంగా ఏర్పేడు మండలంలో ఈ ప్రభావం కనబడనుంది. కన్నలి మోహన్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ముఖ్య అనుచరుడు కావడం విశేషం. కన్నలి మోహన్ రెడ్డిది ఏర్పేడు మండలం అంజిమేడు. ఈయనడ్డి వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశాడు. ప్రధానంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని ఎమ్మెల్యేగా చూడాలని కలలు కనేవాడు. కేవలం ఆయన గెలిస్తే చాలు తనకు ఏమీ అవసరం లేదని భావించేవాడు. ఈయనకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్, తొట్టంబేడు మండలాల్లో విపరీతమైన బంధు వర్గం ఉంది. అంతేకాకుండా కన్నలి మోహన్ రెడ్డికి తనకంటూ బలమైన అనుచర వర్గం ఉంది. 2014, 2019 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డి విజయానికి కన్నలి మోహన్ రెడ్డి అనుచర వర్గం ఎనలేని కృషి చేసింది. అటువంటి కన్నలిమోహన్ రెడ్డిని అణగదొక్కాలని ఎమ్మెల్యే కుట్ర పన్నాడు. కన్నలి మోహన్ రెడ్డి చేసే ప్రతి పనిని అధికారుల సహాయంతో అడ్డుకున్నాడు. అతనికి ఏ పని కూడా చేయకుండా అడ్డుకోవడం మొదలెట్టాడు. ఈ విషయం తెలిసి అనేక పర్యాయాలు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధు సూదన్ రెడ్డి, కన్నలి మోహన్ రెడ్డిల మధ్య సయోధ్య కుదర్చడానికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పంచాయతీ చేసే ప్రయత్నం చేసినా సఫలం కాలేదు . అయినా కన్నలి మోహన్ రెడ్డి ని అణగదొక్కే ప్రయత్నం ఆగలేదు. దీంతో అధికార పక్షాన ఉండి కనీసం తన అనుచర వర్గానికి చిన్న చిన్న పనులు కూడా చేసి పెట్టలేని పరిస్థితిల్లో కన్నలి మోహన్ రెడ్డి మిగిలి పోయారు. బియ్యపు మధు నిర్వాకంతో తీవ్ర నైరాశ్యానికి గురై అసంతృప్తిగా ఉన్న కన్నలి మోహన్ రెడ్డి గత కొద్దిరోజులుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నాడు. రెండు నెలల క్రితం తన అనుచరులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తన రాజకీయ భవిష్యత్ గురించి.. ఎమ్మెల్యే చేస్తున్నా కుట్రలు గురించి చర్చించారు. ఈ క్రమంలోనే ఆయన తన అనుచరులు అభిప్రాయం మేరకు వైసీపీని వీడే యోచన చేశాడు. ఇందులో భాగంగా ఆయన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలిశారు. నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి నేతృత్వంలో భారీ ఎత్తున తన అనుచర వర్గంతో టీడీపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేశారు. కన్నలి మోహన్ రెడ్డి పార్టీని వీడడం వల్ల శ్రీకాళహస్తి ఎమ్మెల్యేకి ఎన్నికల వేళ గట్టి ఎదురుదెబ్బ తగలనుందనడంలో సందేహం లేదు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెంటేస్తే... తెలుగుదేశం పార్టీ నన్ను ఆదరించింది

- జగన్ రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి ఖాయం
- సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర - పుత్తూరు : నారాయణ వనం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనను పార్టీ నుంచి గెంటేస్తే తెలుగుదేశం పార్టీ ఆదరించిందని సత్యవేడు టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. అలాంటి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు యువ నాయకులు నారా లోకేష్ కి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు శనివారం మధ్యాహ్నం 4 గంటలు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నాయకులు కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా భారీ అయన మాట్లాడుతూ వైసీపీలో సుమారు 14 ఏళ్ల పాటు పని చేసినప్పటికీ ఇందులో ఐదేళ్లలో వైకాపా ఎమ్మెల్యేగా సత్యవేడు కు పని చేసినప్పటికీ పెత్తందారులు వద్ద బానిస బతుకులో బతికినట్లు గుర్తు చేశారు జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తన వంతు తప్పు లేదన్నారు ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల కావడంతో ప్రజలకు ఇక 45 రోజులు వరకు స్వచ్ఛ దొరికిందన్నారు ఈ స్వచ్ఛ విముక్తి కలిగిందన్నారు స్వేచ్ఛ స్వతంత్రం కొనసాగించాలంటే శాశ్వతం జగన్ని ఇంటికి పంపడానికి ప్రజల వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధిక మెజార్టీతో గెలిపించడానికి మనమందరం సిద్ధంగా ఉండాలన్నారు ఐదేళ్లు పాటు రాష్ట్రాల్లో విధ్వంసక విజయం పాలనాలతో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారన్నారు ఎస్సీ ఎస్టీకీ కి చెందిన 28 పథకాలు బీసీలకు 30 పథకాలు మైనారిటీలకు చెందిన పథకాలను రద్దుచేసి వందలాది మందిపై మరణ హోమం సృష్టించిన జగన్ పరిపాలనకు ముగింపు పలికే రోజు దగ్గర పడిందన్నారు. ఐదేళ్లలో మేనిఫెస్టోలో 30 హామీలను కూడా అమలు చేయకుండా అన్ని వర్గాల వారిని వంచించింన జగన్ని శాశ్వతంగా ఇంటికి పంపడం ఖాయమన్నారు. చివరకు రక్తం పంచుకుని పుట్టిన చెల్లెలి జగన్ కి ఓటు వేయవద్దని అంటుంటే జగన్ పాలన ఆయన తీరును స్పష్టంగా చెబుతుందన్నారు జగన్ని తాడేపల్లి పాలెస్ నుంచే కాకుండా ఈ రాష్ట్రం నుండి తరిమి కొట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్ భాస్కరన్ మాజీ ఎంపీపీ గోవిందస్వామి కె ఎస్ రవి వేల్ రెడ్డి మాణిక్య రెడ్డి కందస్వామి నాయుడు కిల్లర్ విజయ్ లోకయ్య ఆరుముగం గోవిందశెట్టి గణేష్ బాబు దాన పరశురాం బాలచంద్ర నాయుడు జై చంద్ర నాయుడు బాలసుబ్రమణ్యం దొరవేల్ రెడ్డి టైలర్ బాబు సొరకాయలు ముఖేష్సుబ్రహ్మణ్యం బిట్రసుబ్రహ్మణ్యంశరవణ పాల్గొన్నారు

ఎన్నికలలో చంద్రబాబు చరిత్ర సృష్టించబోతున్నారు

విశాలాంధ్ర- కుప్పం: ఈ వైసీపీ ప్రభుత్వ పాలన ఎన్నికల కోడ్ తో అంతం అయ్యి రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయి, నేటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది, ఎలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ పరంగా చేపట్టరాదు అని, మంచి రోజుల కోసం చంద్ర బాబు పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ దుష్ట పరిపాలనకు ఇదే ఆఖరి రోజు. వాలంటీర్లు ఓటర్లను మభ్య పెట్టే అవకాశాలు వున్నాయి. నిర్భయంగా ప్రజలు ఓటు వేయాలని . ప్రతి రోజు ప్రశాంత నియోజకవర్గం కుప్పం లో వైసీపీ విధ్వం సాలు సృష్టించారు. బాబు ఎన్నడూ లేని విదంగా అభివృద్ధి చేసి చూపిస్తారు అని తెదేపా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా మిత్రుల సమావేశంలో కుప్పం తెదేపా ఇంచార్జి పి.ఎస్ మునిరత్నం అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు వ్యక్తిగత పి.ఏ మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు విముక్తి వచ్చింది అని రాజకీయ నేతల ఫొటోలు ప్రభుత్వ కార్యాలయాల్లో తీసేయాల న్నారు. కుప్పం మున్సిపల్ తెదేపా ఇంచార్జి రాజ్ కుమార్ మాట్లాడుతూ జగనాసుర పాలన పోయింది, ప్రజలు ఆనందంగా వున్నారు. నారా చంద్రబాబు నాయుడు కొన్ని రోజుల్లోనే ప్రజా పాలన తీసుకొస్తారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ముందుకెళ్లాలి, పౌరులు ఓటు హక్కు వినియోగించు కోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసిన వ్యక్తి జగన్ అని, గ్రామాల్లో ఎన్నికల చర్చ మొదలైందని మే 13 న చరిత్ర సృష్టించం బోతున్నారు చంద్రబాబు. శ్యాశ్వత ముగింపు జగన్ ప్రజలు ఇవ్వబోతున్నారు ప్రజలు అని , బాయ్‌బాయ్ జగన్ నినాదమిచ్చారు.

వైసిపికి పతనం తప్పదు

చిత్తూరు టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు: ఎన్నికల కోడ్ అమలు రావడంతో రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వానికి పతనం తప్పదని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలగా రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిం దన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్తగా ఎలాంటి నిర్మా ణాలు నోచుకోకపోగా కట్టిన నిర్మాణాలను కూల్చివేత పనులు కొనసాగాయని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజ ధాని కేంద్రమైన హైదరాబాద్ కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత కూడా చంద్రబాబు కె దక్కిం దన్నారు. అయితే ఒక అవకాశంతో అధికా రంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేసినట్లు ఆరోపించారు . నేడు పోలవరం పూర్తికాకపోక రాజధాని లేని రాష్ట్రంగా నిలిచిపోయిందన్నారు. రాను ఎన్నికల్లో ప్రజలు విజ్ఞత తో ఆలోచించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని విన్నవించారు.

అత్యుత్సాహం ప్రదర్శించకండి, హుందాగా వ్యవహరించండి

- జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జనసేన ం టిడిపి బిజేపి ఉమ్మడి పొత్తులో భాగంగా, శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కేటాయిస్తూ, తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని, జనసేనపార్టీ లోని కొంతమంది కార్యకర్తలు, జనసేనకి ఇవ్వాలని నిరసనలు చేయడాన్ని, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ జనసేనపార్టీ తరపున తీవ్రంగా ఖండిచారు, హెచ్చరించారు. ఈ సదర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ జనసేనపార్టీ 175 నియోజకవర్గాలలో పోటీ చేయడం లేదు, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా,పొత్తులో భాగంగా, 21 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాలలో, జనసేనపార్టీ పోటీ చేస్తుందని, పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. 175 నియోజకవర్గాలలో జనసేనపార్టీ తరఫున టికెట్లు ఆశించడంలో తప్పులేదు.. మనం జనసేనపార్టీ విధేయులుగా ఒక విషయం ఆలోచించాలి.... మనం ఒంటరిగా పోటీ చేయటం లేదు పొత్తులో పోటీ చేస్తున్నామని తెలిపారు. టికెట్టు రాలేదని నిరసనలు, టికెట్ ఇచ్చిన వాళ్ళని వ్యతిరేకించడం పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించడమే అవుతుంది... ఏమి ఆశించకుండా పవన్ కళ్యాణ్ ని కలవకుండా కూడా పార్టీలో పనిచేసిన వ్యక్తులు చాలా మంది నేటికీ ఉన్నారు.... వాళ్లకి ఆశించిన స్థాయిలో గుర్తింపు లేదు నేటికీ...కానీ కొందరికి గుర్తింపు వున్నా, పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు... స్వయాన వాళ్ళ అన్న అయినటువంటి నాగబాబుకి కూడా టికెట్టు లేదు.. పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న అందరూ ఏకీభవించాలని కోరారు. 2014 నుంచి నేను శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ కోసం బలంగా పనిచేస్తున్నాను...2019 కళ్యాణ్ వేరొకరికి టికెట్ ఇచ్చినా కూడా, నేను పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించలేదు.. పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి ఉన్నాను..పార్టీకి విధేయుడుగా ఉన్నాను... టికెట్ ఆశించడం తప్పు కాదు, కానీ పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని వ్యతిరేకించడం తప్పు...ఆయన నిర్ణయాలు ప్రజా శ్రేయస్సు కొరకు రాష్ట్ర ప్రయోజనాలు కొరకు ఆలోచి ద్దాం పవన్ కళ్యాణ్ గారిని గెలిపించు కుంటామని పిలుపునిచ్చారు. పొత్తు ధర్మం పాటిస్తూ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మన మద్దతు ఇస్తూ గెలిపించుకుంటామని చెప్పారు.

రూ.2.08 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభం

- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలో సబ్ స్టేషన్ ను తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. శనివారం ఈ కార్యక్రమం వేడుకగా సాగింది. కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగనన్న నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడంతో పాటు జగనన్న కాలనీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు చొరవ తీసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తొండవాడ జగనన్న కాలనీలో రూ.2.08 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. అంతే కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా 24/7 విద్యుత్ ఉండేలా 5 మెగా వాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు కోసం నిరంతరం పరితపించే ప్రభుత్వాన్ని, సీఎం జగన్మోహన్ రెడ్డిని తిరిగి ఎన్నుకుని సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగించేలా కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, సర్పంచ్ మల్లం దీపికా రెడ్డి, పార్టీ చంద్రగిరి డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఎఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ విజయకు ఘన నివాళి

చంద్రగిరి - చంద్రగిరి: చంద్రగిరి కొత్తపేటకు చెందిన డాక్టర్ సిద్దయ్య సతీమణి డాక్టర్ విజయ శనివారం మృతి చెందడంతో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఘనంగా ఆమెకు నివాళులర్పించారు. శనివారం ఉదయం చంద్రగిరి చేరుకున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చంద్రగిరిలో డాక్టర్ సిద్దయ్య, డాక్టర్ విజయ అంటే తెలియని వారు లేరని, వీరి కుటుంబం ఆరోగ్య ప్రదాతలని తెలియజేశారు. చంద్రగిరి పట్టణంలో ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించిన డాక్టర్ విజయ మరణం ప్రజలకు తీరని లోటు అని హర్షిత్ రెడ్డి వెల్లడించారు.

13వ వార్డులో ఇంటి పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని 13వ వార్డులో శనివారం జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాంద్ర నారాయణ రెడ్డి చేతులమీగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఇళ్లతోపాటు రిజిస్ట్రేషన్ పత్రాలు అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో 13వ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పట్టణం చంద్రగిరి కోట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు, యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పంపిణీ చేశారు. గ్రామంలో కృష్ణమూర్తి అనే కార్యకర్త అనారోగ్యంతో ఆసుపత్రి పాలవ్వడంతో అధికంగా వైద్య ఖర్చులు అయ్యాయి. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా రెండు లక్షల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో కృష్ణమూర్తికి శనివారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పార్టీ కన్వీనర్ మస్తాన్, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు. మైక్ సెట్ పంపిణి చంద్రగిరి కోట గ్రామంలోని వినాయక స్వామి ఆలయానికి మైక్ సెట్ ను ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక భావాలు ప్రతి ఒక్కరులో పెంపొందించేందుకు ఆలయాలకు మైక్ సెట్ లు పంపిణీ చేస్తున్నామని ఆయన వెల్లడించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వితరణతో ప్రతి ఆలయానికి మైక్ సెట్లు అందజేస్తున్నామని అన్నారు.

వాసవి క్లబ్ చే చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర -చౌడేపల్లి : ఆంధ్ర రాష్ట్ర అవతరణకై పోరాడిన అమరజీవి పొట్టి శ్రీరాము లు జయంతి సందర్భంగా వాసవి క్లబ్ నెంబర్ ఐన నంబూరి మహేష్ బాబు అంగడి వద్ద చలివేంద్ర కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం వాసవి క్లబ్ మరియు వాసవి క్లబ్ వనిత చౌడేపల్లి వారి ఆధ్వర్యంలో మొదట పూజా కార్యక్రమం అందరూ జేజేలు పలకడం అందరికీ స్వీట్స్ పంచడం జరిగినది ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ నాగలక్ష్మి వాసవి క్లబ్ వనితా క్లబ్ అధ్యక్షులు రామ కుమార్, ఉషారాణి, కార్యదర్శులు శ్రీనాథ్ కోశాధికారులు లోకేష్ లలిత కుమారి మరియు మెంబర్స్ అందరూ హాజరవ్వడం జరిగినది.

పేదల సొంతింటి కల సాకారం చేసిన ఘనత జగనన్నదే: హర్షిత్ రెడ్డి

లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందచేత

విశాలాంధ్ర – పాకాల :రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని చంద్రగిరి శాసన సభ్యులు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తెలిపారు శనివారం పాకాల మండలంలోని పాకాల , చెన్నుగారి పల్లి ,ఉప్పరపల్లి , దామలచెరువు, ఇరంగారి పల్లి గాదంకి ,పంటపల్లి గ్రామ పంచాయతీల్లో లబ్ధిదారులకు హర్షిత్ రెడ్డి స్వయంగా రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగనన్న నిరుపేదలకు ఏ కష్టం రాకుండా సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టా రన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ కలగనే సొంతింటి కలను కూడా సాకారం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 30 లక్షల మందికి లబ్ధిదారులకు ఇంటి స్థలం పట్టా అందజేశారన్నారు. ఒక్క పట్టాలతోనే ఆగిపోలేదు..ఇంటి నిర్మాణానికి రుణ సదుపాయాన్ని కల్పించారని తెలిపారు. అంతే కాకుండా నేడు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారన్నారు. ఇంతగా నిరుపేద ప్రజలకు కష్టం దరిచేరకుండా చూసుకునే ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా ప్రజలకు సేవ చేసిన సందర్భాలు లేవని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు మంజూరుకు గతంలో జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సిన దుస్థితి ఉండేదన్నారు. కానీ నేడు కులం, మతం, వర్గం తేడా లేకుండా, ఎటువంటి మధ్య వర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బు జమ చేశామని తెలియజేశారు. రాష్ట్రంలో అత్యధికంగా చంద్రగిరి నియోజకవర్గంలో 12 వేల మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేసినట్లు వెల్లడించారు. సుపరిపాలన అందించే సీఎం జగన్ ను మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యుల్లా భావించి ప్రజా సేవ చేశారని కొనియాడారు. నిరుపేద మహిళలకు చేయూత, ఆసరా పథకాల ద్వారా లబ్ధిని అందజేశారు. అంతే కాకుండా అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన అంటూ అనేక పథకాలను అమలు చేశారన్నారు. మా నుంచి మేలు జరిగిందనిపిస్తేనే.. మీ ఓటుతో మా అన్న మోహిత్ రెడ్డి ని ఆశీర్వదించండి.. అని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రజల కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం , వైకాపా మండల పరిశీలకులు కేశవమూర్తి రెడ్డి స్థానిక సర్పంచులు , ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజ మార్గం

జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం

విశాలాంధ్ర – గూడూరు : రాజీ మార్గమే రాజ మార్గమని లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవడంతో సమయం, డబ్బును ఆదా చేసుకోవచ్చని గూడూరు ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం వెల్లడించారు. శనివారం గూడూరు పట్టణంలోని కోర్టు హాల్లో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. పలుకేసుల్లోని కక్షిదారులు పాల్గొన్నారు. ఏడవ అదనపు జిల్లా జడ్జి పర్వీన్ సుల్తానా బేగం మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలతో కేసులు పెట్టుకుని ఏళ్ల తరబడి కోర్టు చుట్టూ తిరగడం వలన డబ్బు, సమయం వృధా అయిపోతుందన్నారు. ఈ సమావేశంలో సబ్ జడ్జిలు, లాయరు, కక్షిదారులు పాల్గొన్నారు.

మహిళాపక్షపాతి వైయస్ జగన్

విశాలాంధ్ర-కోట:- మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన వైఎస్ జగన్ మహిళా పక్షపాతి అని ఎమ్మెల్సీ, గూడూరు నియోజక వర్గం ఇన్చార్జ్ మేరిగ మురళి పేర్కొన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన వైఎస్సార్ చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందజేస్తున్నారన్నారు. అనంతరం 18756 మంది లబ్ధిదారులకు 6కోట్ల 84 లక్షల చెక్కను అందజేశారు.అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి,యరటపల్లి మధుసూదన్ రెడ్డి,ఎంపీపీ దారని అంజమ్మ, మాజీ జెడ్పీటీసీ ఉప్పల ప్రసాద్ గౌడ్,పలువురునాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర – నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలో భాషా సంయుక్తరాష్ట్రాల పితామహుడు,ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయులు శ్రీ పొట్టి శ్రీరాములు 123 జయంతి వేడుకలను నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కనమర్లపూడి సుబ్రహ్మణ్యం,నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి సొల్లేటి చంద్రశేఖర్, కోశాధికారి మెంట మల్లికార్జున రావు, కమిటీ సభ్యులు సుంకు సుబ్బారావు, గాదంశెట్టి నాగరాజు,తాతా బలరాం, గూడూరు కిషోర్, కిరణ్ కుమార్,సొల్లేటి మోహన్,మైనపల్లి చంద్రశేఖర్,మునగాల కృష్ణారావు,కంకిపాటి పాండురంగయ్య,శ్రీ వాసవి యువజన సమాఖ్య సభ్యులు గాదంశెట్టి సాగర్, యచ్చ నాగేంద్ర,బొడ్డు ఆంజనేయ ప్రసాద్, అయితా రాము, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఒక్క ఛాన్స్ తో రాష్ట్రం అధోగతి

విశాలాంధ్ర – గూడూరు : శంఖారావం సూపర్ 6 పథకాల గురించి ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం టీడీపీ యువత ఆధ్వర్యంలో డాక్టర్ పాశం జస్వంత్ కుమార్ గూడూరు పట్టణంలోని హాస్పిటల్ రోడ్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు మంచి భవిష్యత్ అందించాలన్నా, విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలన్నారు. సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివరించారు. కరపత్రాలను అన్ని దుకాణదారులకు అందించారు.

వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా దామినేటి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లారపు శ్రీరాములు

రాష్ట్ర కార్యదర్శిగా గుండ్లూరు సురేష్‌బాబు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీలో చంద్రగిరి నియోజకవర్గంకు పెద్దపీట వేశారు.రాష్ట్ర కమిటీలో ముగ్గురు నాయకులకు పదవులు దక్కాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా పనిచేసిన దామినేటి కేశవులు ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అత్యంత ఆప్తుడు. తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీకి చెందిన కేశవులును శుక్రవారం ప్రకటించిన పార్టీ రాష్ట్ర కమిటీలో అత్యంత కీలకమైన రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. అలాగే తిరుపతి రూరల్ మండలం పుదిపట్లకు చెందిన మల్లారపు శ్రీరాములు ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, పాకాల మండలానికి చెందిన గుండ్లూరి సురేష్‌బాబును రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ సెంట్రల్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. తమపై నమ్మకంతో తమను రాష్ట్ర స్థాయి పదవులకు ఎంపిక చేసిన సీఎం ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలకు దామినేటి కేశవులు, శ్రీరాములు, సురేష్‌బాబులు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేస్తామన్నారు.

బాబు ముఖ్యమంత్రి అయ్యేవరకు ఆవిటితనాన్ని లెక్క చేయను

శ్రీవారికి మొక్కులు చెల్లిస్తున్న జీవన్ కుమార్

విశాలాంధ్ర – చంద్రగిరి: రాష్ట్ర యువత భవితకు భరోసా కల్పించటమే కాకుండా ప్రత్యేక ప్రతిభావంతులకు సమర్ధవంతంగా సంక్షేమ పథకాలు అందించే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేంతవరకు నా అవిటి తనాన్ని కూడా లెక్కచేయకుండా ప్రతి శనివారం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి శ్రీవారి మెట్టు మార్గం ద్వారా వెళ్లి మొక్కులు చెల్లించుకుంటున్నానని ఈ శనివారంతో కలిపి ఆరో వారాలుగా శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నానని తెలుగుదేశం పార్టీ అభిమాని పెరుమాళ్ళ పల్లకి చెందిన ప్రత్యేక ప్రతిభవంతుడు జీవన్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన శ్రీవారి మెట్టు మార్గం ద్వారా తిరుమల చేరుకుని తన ఇష్టదైవం శ్రీవెంకటేశ్వర స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుకొన్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుంధుభి మోగించి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని, అలాగే చంద్రగిరి నియోజకవర్గాన్ని అవినీతి లేని నియోజకవర్గంగా మార్చటానికి కంకణం కట్టుకున్న పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలుపొందడం తథ్యమని జీవన్ కుమార్ జోష్యం చెప్పారు.

మేలు జరిగిందనిపిస్తేనే మీ ఓటుతో ఆశీర్వదించండి

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలోని పంచాయతీల్లో తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటించారు. శనివారం తిరుచానూరు, ముళ్ళపూడి, పాడిపేట, పేరూరు, చెర్లోపల్లి, చిగురువాడ, అవిలాల పంచాయతీల్లో లబ్ధిదారులకు స్వయంగా రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం లభించింది. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగనన్న నిరుపేదలకు ఏ కష్టం రాకుండా సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టా రన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ కలగనే సొంతింటి కలను కూడా సాకారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, జెడ్పీటీసీ రత్నమ్మ, సింగిల్ విండో ఛైర్మెన్ హేమాద్రి రెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు రామచంద్రా రెడ్డి, సురేష్ రెడ్డి, ధనమని రెడ్డి, ప్రదీప్ రెడ్డి, దామినేటి కేశవులు, వెంకటరమణ, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

డివి సత్రంలో టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రచారానికి రాని వేనాటి,ముప్పాల కంచుకోటలో చీలికలు

విశాలాంధ్ర – దొరవారి సత్రం : సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారత జనతా పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా విజయ్ శ్రీ ఎన్నికల ప్రచారం శనివారం ప్రారంభమైంది. దొరవారిసత్రం మండల పరిధిలోని తుంగమడుగు బూదురు , తనయాలి గ్రామాల్లో ఇంటింటా పేట అభ్యర్థి చేతుల మీదుగా బాబు షూరిటీ భవిష్యత్ కి గ్యారెంటీ పోస్టల్ ను అందజేశారు. ఈ ప్రచారంలో గ్రామాలను ప్రజలు కూడా సంఘీభావం తెలపడంతో ప్రచారం జోరు ఎక్కింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కూడా ఎన్నడు దొరవారిసత్రం మండలంలో ఎన్నికల ప్రచారం జరిగితే వేనాటి కుటుంబీకులు లేకుండా ఎప్పుడు ప్రచారం జరగలేదు. తెలుగుదేశం పార్టీలో గత కొంతకాలం నుండి వర్గ విభేదాలతో సతమత అవుతున్న విషయం తెలిసిందే . తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి ప్రచారానికి రాకపోవడంతో టిడిపి నాయకులు సతమత అవుతున్నారు. 2014 ఎన్నికల తర్వాత టీడీపీ పార్టీలోకి వచ్చిన మాజీ జెడ్పీటీసీ ముప్పాల విజేత తనదైన శైలిలో అందరిని కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఆమె కూడా ప్రచారానికి రాకపోవడంతో గ్రామాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులు ఏ వర్గంలో ఉండాలో తెలియక తల పట్టుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్ని పార్టీలను కలుపుకుంటూ గెలిపే దిశగా పయనం చేస్తుంటే మండలంలో నాయకులు మాత్రం మధ్య సమన్వయం లేకపోవడంతో ఈ సారి గెలుపుకు ఎంతవరకు దారితీస్తుందో వేచి చూడాలి.

తెలుగుదేశం పార్టీని వీడిన వేనాటి చంద్రారెడ్డి

విశాలాంధ్ర– సూళ్లూరుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నేత సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్ర రెడ్డి తెలుగుదేశం పార్టీ కి గుడ్ బై చెప్పారు. తెలుగుదేశం పార్టీ సులూరుపేట నియోజకవర్గ అభ్యర్థి ఎంపికలో తమకు ప్రాధాన్యత ఇవ్వకుండా కనీసం సమాచారం ఇవ్వలేదని మనస్తాపన చెంది పార్టీని వీడిన వేనాటి రామచంద్రారెడ్డి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ప్రాధాన్యత లేనందువలన మనస్థాపనతో పార్టీ నుండి వెళ్ళుతున్నట్లు తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిని తామే కాండేట్ ని ఖరారు చేసిచంద్రబాబు నాయుడుకి తెలియపరిచే వాళ్ళమని తెలుగుదేశం పార్టీ కోసం కోట్ల రూపాయలు నష్టపోయామని అన్నారు. అయినా కూడా పార్టీని వేయకూడదు అని పార్టీలో కొనసాగుతూ ఉంటే ఇప్పుడు క్రొత్త వారికి మాత్రమే ప్రాధాన్యతీస్తూ తనని నమ్ముకున్న కార్యకర్తలని నాయకులు ఆర్థికంగానూ రాజకీయంగానూ నష్టపోయారు వారికి భరోసా ఇవ్వడంలో పార్టీ విఫలమైందన్నారు.ఉంచడంతో కార్యకర్తలతో చర్చించి పార్టీకి గుడ్ బాయ్ చెబుతున్నాన్నారు. కొంతమంది స్వార్థపరుల స్వలాభం కోసం తాము బలి బలి అయ్యానని వాపోయారు. తన బాధ చెప్పుకుందామని చంద్రబాబు నాయుడు దగ్గరికి వెళితే కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ తనకి ఎప్పుడూ సహాయం చేయలేదని తనకి ఏ పదవి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జోహార్ అంటూ తెలుగుదేశం పార్టీకి బై బై అంటూ తెలిపారు. తను నమ్ముకున్న కార్యకర్తలతో చర్చించి త్వరలోనే తన నిర్ణయం తెలుపుతామన్నారు.

గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు కట్టుదిట్టం

విశాలాంధ్ర -తిరుపతి : ఎపిపిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వారితో వర్చువల్ పద్ధతిలో జూమ్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పాటించవలసిన కార్యాచరణను వివరించారు.తిరుపతి జిల్లా నుండి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ స్థానిక కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 16 పరీక్ష కేంద్రాల వద్ద జరగబోయే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణకు నలుగురు అదనపు ఎస్పీలు, 6 మంది డిఎస్పీలు, 14 మంది సీఐలతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు.మాల్ ప్రాక్టీస్ జరగకుండా ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయుటకు ఫ్రిస్కింగ్ యాక్సెస్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి, విజయవంతం చేస్తామన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఏపీపీఎస్సీ సూచించిన సూచనలను తూచా తప్పకుండా పాటించి, పోలీసు వారికి సహకరించాలన్నారు.ఏపీపీఎస్సీ గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష గురించి ఏమైనా రూమర్లు ఉంటే వెంటనే పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని అభ్యర్థులకు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ విజ్ఞప్తి చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీలు కులశేఖర్ శాంతి భద్రతలు, రాజేంద్ర సెబ్, శ్రీనివాసరావు ఏఆర్, డీఎస్పీలు భాస్కర్ రెడ్డి ఎస్బి, రవీంద్రారెడ్డి ఏఆర్, రమణయ్య ఏఆర్, ఎస్బి సిఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల ఆత్మగౌరవం శ్రీ పొట్టి శ్రీరాములు

: టీటీడీ చీఫ్ మ్యూజియం అధికారి శ్రీ క్రిష్ణా రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని టీటీడీ చీఫ్ మ్యూజియం అధికారి శ్రీ క్రిష్ణా రెడ్డి కొనియాడారు. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చీఫ్ మ్యూజియం అధికారి శ్రీ క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ, చెన్నైలో పుట్టి పెరిగిన శ్రీ పొట్టి శ్రీరాములు ముంబైలో రైల్వే ఉద్యోగం చేశారని చెప్పారు. ఆ తర్వాత గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై సబర్మతి ఆశ్రమానికి వెళ్లారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. గాంధీజీ స్ఫూర్తితో హరిజనులకు ఆలయ ప్రవేశం చేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గాంధీ స్మారక నిధి సంచాలకులుగా మద్రాస్ రాష్ట్రమంతా పర్యటించేవారని, తద్వారా ఆయనకు ప్రజా సమస్యలు తెలిసేవని చెప్పారు. ఇతరుల కోసం తమ జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడేవాడే నాయకుడిగా నిలుస్తాడని, శ్రీ పొట్టి శ్రీరాములు ఇందుకు నిదర్శనమని అన్నారు. చెన్నై రాయపేట రోడ్డులో గల శ్రీ బులుసు సాంబమూర్తి నివాసంలో నిరాహార దీక్ష ప్రారంభించారని, ఎంతో పట్టుదలతో దీక్షను కొనసాగించి చివరకు ప్రాణత్యాగం చేశారని వివరించారు. అనంతరం సిపిఆర్వో డా.టి.రవి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు టీటీడీ శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. తెలుగు భాషకున్న ప్రాముఖ్యత, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో కలిగే లాభాలను దృష్టిలో ఉంచుకుని ఆయన అహింసా పద్ధతిలో పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. గాంధీజీ శిష్యుడిగా మారి జాతీయోద్యమంలో పాల్గొని ఆరు సార్లు జైలుకు వెళ్లారన్నారు. గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని చెప్పారు. ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం ఎంతవరకైనా వెళ్లాలన్న ఆయన దృఢ సంకల్పం ఎంతో గొప్పదన్నారు.తరువాత పలువురు టీటీడీ ఉద్యోగులు ప్రసంగించారు. అంతకుముందు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అతిథులు పుష్పాంజలి ఘటించారు.సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో శ్రీమతి స్నేహలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శ్రీకాళహస్తి దేవస్థానం దూర్జటి కళా ప్రాంగణం దూర్జటి కళా ప్రాంగణం నందు కళలయనృత్య అకాడమి వారు ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించి ంది. ముంబయ్ కు చెందిన గురు డాక్టర్ నరేష్ పిళ్లై కళలయనృత్య అకాడమి వారి ఆధ్వర్యంలో గురువు డాక్టర్ నరేష్ పిళ్లై, వారి కళాబృ ందం శివపురాణాన్ని భరతనాట్యం ద్వారా అత్యంత వైభవంగా ప్రదర్శించారు. వారు కనపరిచిన శివపురా ణాన్ని కళాప్రాంగణంలోని, పలువురు కళాకారులను వారి ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో డాక్టర్ నరేష్ పిళ్లై , వారి శిష్య బృందాన్ని సత్కరించి, ప్రశంసా పత్రాలను అందజేసి, స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ పిళ్లై మాట్లాడుతూ మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని తాను శ్రీకాళహస్తిలో తన శిష్య బృందంతో ఈ కళాప్రాంగణం నందు తన కళలను ప్రదర్శించడం పూర్వజన్మ సుకృతం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. భరతనాట్యాన్ని దశదిశలా వ్యాప్తి చెందే విధంగా తాను అనేక మంది దేశ విదేశీయులకు భరతనాట్యాన్ని నేర్పుతూ , భావితరాలకు భరతనాట్యాన్ని అందజేస్తున్నానని, నాట్యాచారుడైనటువంటి పరమేశ్వరుని ముంగిట, తాను నేడు ఆయన మహత్యాన్ని తెలియజేసే విధంగా శివపురాణాన్ని భరతనాట్యం ద్వారా రసజ్ఞులైన కళాకారుల ముందుట తన కలను ప్రదర్శించడం ఆ శివయ్య తనకిచ్చిన వరమని తెలియజేశారు.

ప్రోటోకాల్ దర్శనాలు రద్దు

కాణిపాకం ఆలయ ఈవో వెంకటేశు

విశాలాంధ్ర -చిత్తూరు: కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రోటోకాల్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశు తెలిపారు. శనివారం సాయంత్రం మూడు గంటలకు ఎన్నికల కమిషనర్ దేశవ్యాప్తంగా పార్లమెంటు శాసనసభ ,ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో ఆంధ్ర రాష్ట్రంలో శాసనసభ, పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనిపై ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని వివరించారు. దీంతో శనివారం సాయంత్రం మూడు గంటల నుంచి జూన్ 6 న ఎన్నికల కోడ్ రద్దు అయ్యే ఆలయంలో ప్రోటో కాల్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు. ఇకపై రూ 150, రూ.100, ఉచిత దర్శన క్యూలైన్లలో భక్తులు, అందరూ దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. వీఐపీ గేటు, పి ఆర్ఓ ఆఫీసు పూర్తిగా మూసివేయబడుతుందని తెలిపారు.

నాట్యంతో అలరించిన చిన్నారి వెంకటగిరి ప్రత్యుష

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : పట్నంలోని ధూర్జటి కళా ప్రాంగణంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ముగింపు రోజున చిన్నారి వెంకటగిరి ప్రత్యుష భరతనాట్య నృత్య ప్రదర్శన జరిగింది. తన హావ భావాలతో భక్తులను భక్తిపారవశంలో ముంచెత్తింది. ఓం శివ శంభో, అన్నమయ్య కీర్తనలు మరియు అమ్మవారి భక్తి పాటలకు భరతనాట్యం చేసింది. అనంతరం దేవస్థానం తరఫున తీర్థప్రసాదాలు, స్వామి అమ్మవారి ప్రతిమ బహుమతిగా అందించారు.

చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - తడ : తడ మండల పరిధిలోని బీవీ పాలెం ఉమ్మడి తనిఖీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ శ్రీ కృష్ణ కాంత్ పటేల్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు . శనివారం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఉమ్మడి తనిఖీ కేంద్రాల వద్ద వాహన తనిఖీలు చేపట్టేందుకు ఏర్పాటుచేసిన పోలీస్ అవుట్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేపట్టి విధులలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మద్యం నగదు బంగారం వెండి లాంటి వస్తువులు అక్రమంగా తరలించ కుండా ఉండేందుకు గట్టి నిఘా యేర్పాటు చేశామని పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు దీంతోపాటు సూళ్లూరుపేట సిఐ మధుబాబు తడ ఎస్సై పి నరసింహారావు వీరి వెంట ఉన్నారు